# AWARENESS PROGRAMME ON

# "AIDS"

## (IN VIEW OF WORLD AIDS DAY)

## 1ST DECEMBER, 2017



Inviting the Guests by Sri V. Seshagiri Rao, NSS Officer



Dr. V. Narayana Rao, Principal addressing the students



Invited talk by Prof. Dr. Paladugu Rambabu, M.D.D.V Skin & V.D Clinic, Vijayawada





Staff & Students at the Programme



Felicitation to Prof. Dr. Paladugu Rambabu, M.D.D.V Skin & V.D Clinic, Vijayawada

# CONDUCTING RALLY

















# PAPER CLIPPINGS

# ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొడదాం



మాట్లాడుతున్న డాక్టర్ పాలడుగు రాంబాబు

**చిట్టినగర్/వన్‌టౌన్ :** ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొడదామని డాక్టర్ కౌతవరపు రవీంద్ర, పిళ్లా రామకృష్ణ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని తంగిరాల ప్రభాకరరావు ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం గొల్లపాలెంగట్టు ఆర్‌సీఎం హై స్కూల్ విద్యార్థులు అవగాహన ర్యాలీ, ప్రతిజ్ఞ చేశారు. ట్రస్ట్ నిర్వాహకుడు తంగిరాల కృపా, టీడీపీ నగర ఉపాధ్యక్షుడు పేరాబత్తుల రమణ, నేత పిళ్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అనుబంధాలను కొనసాగించాలి

అనుబంధాలను కొనసాగిస్తూ ఎయిడ్స్ వంటి మహమ్మారికి దూరంగా ఉండాలని ప్రభుత్వాస్పత్రి రిటైర్డ్ సూపరింటెండెంట్ సిద్ధార్థ మెడికల్ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ పాలడుగు రాంబాబు అన్నారు. కొత్తపేటలోని కేబీఎన్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్, ఎన్‌సీసీ, రెడ్‌రిబ్బన్ క్లబ్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రదర్శన, సదస్సు కార్యక్రమాలను ఆ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఆయన



గొల్లపాలెంగట్టు ఆర్‌సీఎం స్కూల్ విద్యార్థుల ర్యాలీ



హాజరైన విద్యార్థులు

మాట్లాడుతూ దేశంలో 80వ దశకంలో మొదటి సారిగా ఎయిడ్స్‌ను గుర్తించారని చెప్పారు. ఈ క్రిమిని హెచ్‌ఐవీగా పేర్కొంటామన్నారు. ఈ వ్యాధి బయట పడటానికి ఐదు నుంచి 20 సంవత్సరాలు పట్టే అవకాశముందన్నారు. దేశంలో దీని తీవ్రత ఉన్నా ప్రభుత్వం, ఇతర సామాజిక సేవా సంస్థలు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలతో పెరుగుదల శాతాన్ని బాగా తగ్గిందన్నారు. ప్రపంచంలో ఉన్న ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల్లో పదిశాతం దేశంలో ఉండగా, అందులో పది శాతం తెలుగుప్రాంతాల్లో ఉన్నారన్నారు. నగరంలో ఆ సంఖ్య అధికంగా ఉన్నట్లు నివేదిక చెబుతున్నాయని తెలిపారు. రక్తమార్పిడి, అవయవ మార్పిడి అంశాల్లోనూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ ఎయిడ్స్‌పై సమాజంలో మరింత చర్చ జరగాలని కోరారు. తొలుత విద్యార్థులతో అవగాహన ర్యాలీని నిర్వహించారు. సభలో కళాశాల పీజీ విభాగ డైరెక్టర్ వై.నరసింహారావు, రెడ్ రిబ్బన్‌క్లబ్ కన్వీనర్ ఎంవీ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sat, 02 December 2017
epaper.andhrajyothy.com//c/24281310

# ఎయిడ్స్ రహితంగా రాష్ట్రం



మాట్లాడుతున్న పాలడుగు రాంబాబు

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** ఎయిడ్స్ మహమ్మారికి దూరంగా ఉండాలని విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి విశ్రాంత సూపరింటెండెంట్ పాలడుగు రాంబాబు అన్నారు. కొత్తపేట కేబీఎన్ కళాశాలలో ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్, రెడ్‌రిబ్బన్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఎయిడ్స్ డే ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ దేశంలో 1980వ దశకంలో మొదటిసారి ఎయిడ్స్‌ను గుర్తించారని తెలిపారు. భారత దేశంలో కూడా ఎయిడ్స్ బాధితులు ఎక్కువగానే ఉండేవారని, ప్రభుత్వాలు, ప్రచార మాధ్యమాలు, సామాజిక సంస్థలు అవగాహన కల్పించడం ద్వారా కొంత శాతాన్ని తగ్గించగలిగారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ నారాయణరావు, పీజీ కళాశాల డైరెక్టర్ నరసింహారావు, రెడ్ రిబ్బన్ కన్వీనర్ ఎంవీ శ్రీనివాసరావు, విజయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

**విద్యాధరపురం, న్యూస్‌టుడే:** ఎయిడ్స్ రహితంగా రాష్ట్రాన్ని నిలిపేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎట్కిన్‌సన్ హైస్కూల్ ప్రిన్సిపాల్ మేరీ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు భవానీపురంలో శుక్రవారం ప్రదర్శన నిర్వహించారు. ఎయిడ్స్ బారిన పడవద్దు... ప్రాణాలు కోల్పోవద్దు అంటూ ప్లకార్డులు పట్టుకొని విద్యార్థులు నినాదాలు చేశారు. భవానీపురం ఐరన్ యార్డు నుంచి ప్రారంభమైన ప్రదర్శన జోజినగర్, ఊర్మిళానగర్, ఏకలవ్యనగర్ మీదుగా తిరిగి పాఠశాల వద్దకు చేరింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మేరీ మాట్లాడుతూ ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న హెచ్‌ఐవీని సమూలంగా నిర్మూలించేందుకు ప్రభుత్వం కూడా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఎయిడ్స్ నివారణ, వ్యాధి లక్షణాలు తదితర అంశాల గురించి వివరించారు.



ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

# అవగాహనతో ఎయిడ్స్ దూరం

**వన్‌టౌన్/వించిపేట:**యువత ఎయిడ్స్ బారిన పడకుండా జాగ్రత్త వహించాలని విజయవాడ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ రిటైర్డ్ సూపరింటెండెంట్, సిద్ధార్థ మెడికల్ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ పాలడుగు రాంబాబు తెలిపారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్, ఎన్‌సీసీ, రెడ్‌రిబ్బన్ క్లబ్ విభాగాల ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ అవగాహనా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ప్రదర్శన, సదస్సు కార్యక్రమాలను ఆ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా హాజరైన డాక్టర్ పాలడుగు రాంబాబు మాట్లాడుతూ వ్యాధి నిరోధక శక్తిని నశింపజేసే క్రిమిని హెచ్ఐవీగా పేర్కొంటామని తెలిపారు. ఈ వ్యాధి బయట పడటానికి ఐదు నుంచి 20 సంవత్సరాల సమయం కూడా పట్టే అవకాశముందని చెప్పారు. ప్రపంచ దేశాల్లో దీని తీవ్రత పెరుగుతూనే ఉందన్నారు. భారతదేశంలో కూడా దీని తీవ్రత ఉన్నా ప్రభుత్వం, ఇతర సామాజిక సేవా సంస్థలు నిర్వహిస్తున్న అవగాహనా కార్యక్రమాలతో పెరుగుదల శాతాన్ని బాగా తగ్గించామని వెల్లడించారు. కానీ మళ్లీ కొద్ది సంవత్సరాలుగా దీని తీవ్రత దేశంలోనూ, రాష్ట్రంలోనూ పెరిగిందని వివరించారు. ప్రపంచంలో ఉన్న ఎయిడ్స్ బాధితుల్లో పది శాతం భారతదేశంలో ఉండగా అందులో పది శాతం తెలుగు ప్రాంతాల్లోనే ఉన్నారన్నారు. అందులోనూ విజయవాడలో ఆ సంఖ్య అధికంగా ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి గురించి సమాజంలో మరింత చర్చ జరగాలన్నారు. దాని లక్షణాలు, దాని వల్ల చోటు చేసుకునే సామాజిక రుగ్మతలు తదితర అంశాలపై సమాజాన్ని చైతన్యవంతం చేసేందుకు విద్యార్థులు కృషి చేయాలన్నారు. తొలుత విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కళాశాల పీజీ డైరెక్టర్ వై.నరసింహారావు రెడ్‌రిబ్బన్ క్లబ్ కన్వీనర్ ఎంవీ శ్రీనివాసరావు తదితరులు ప్రసంగించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ -2 ఆఫీసర్ వీఎస్‌రావు స్వాగతం పలకగా, ఎన్‌సీసీ ఆఫీసర్ కేపీటీ విజయభాస్కర్ వందన సమర్పణ చేశారు.



ర్యాలీ ప్రారంభిస్తున్న డాక్టర్ రవీంద్ర


మాట్లాడుతున్న డాక్టర్ రాంబాబు



ర్యాలీ చేస్తున్న ఎన్‌సీసీ విద్యార్థులు

## రోగులను ప్రేమతో ఆదరించాలి...

**వించిపేట:**ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని తంగిరాల ప్రభాకర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొత్తపేటలోని ఆర్సీఎం పాఠశాల విద్యార్థులకు ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ కౌతవరపు రవీంద్ర హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎయిడ్స్‌పై కొద్దిపాటి అవగాహన ఉంటే ఆ వ్యాధి నుంచి దూరంగా ఉండవచ్చని తెలిపారు. ఎయిడ్స్‌తో బాధపడేవారిని హేళన చేయకుండా ప్రేమతో ఆదరించాలని సూచించారు. గొల్లపాలెంగట్టురోడ్డులో విద్యార్థులతో కలసి ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ పిళ్లా రామకృష్ణ, ట్రస్ట్ చైర్మన్ తంగిరాల కృప, పేరాబత్తుల రమణ, పిళ్ళా శ్రీనివాసరావు, దాసరి ఏసు, ఉప్పుడి రాము, తదితరులు పాల్గొన్నారు.


సాక్షి
Sat, 02 December 2017
epaper.sakshi.com//c/24281101


# సత్ప్రవర్తనే ఎయిడ్స్‌కు సరైన చికిత్స

**వన్‌టౌన్, డిసెంబర్ 1 (కెఎన్ఎన్):** హెచ్ఐవి ఎయిడ్స్‌కు సత్ప్రవర్తనే సరైన వ్యాక్సిన్ అని విజయవాడ జనరల్ హాస్పిటల్ విశ్రాంత సూపరింటెండెంట్, సిద్ధార్థ మెడికల్ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ పాలడుగు రాంబాబు అన్నారు. పాతబస్తీలోని గాంధీజీ నగర పాలక సంస్థ పాఠశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి, రెడ్ రిబ్బన్‌క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాంబాబు మాట్లాడుతూ ప్రజల్లో హెచ్ఐవి ఎయిడ్స్ గురించి పూర్తిగా అవగాహన కలగాలన్నారు. దీని గురించి అధికంగా చర్చించటం కారణంగా దీనిని కొంత వరకు అరికట్టవచ్చన్నారు. దీనికి విద్యార్థులే శ్రీకారం చుట్టాలన్నారు. 1981లో అమెరికాలో స్వలింగ సంపర్కుల్లో కనుగొన్న ఈ వ్యాధి అనంతరం ప్రపంచాన్ని గడగడలాడించిందన్నారు. 1988 నుంచి ప్రపంచ ఎయిడ్స్‌దినోత్సవంగా జరుపుకుంటున్నారన్నారు. ఇది కేవలం ప్రజల్లో అవగాహన కల్గజేయటం కోసమేనని చెప్పారు. ఇటీవల కాలంలో కొన్ని సంస్థలు వ్యాధి తీవ్రతను తగ్గించేందుకు ఇటీవల మందులు ప్రవేశపెట్ట టంతో ప్రజల్లో భయాందోళనలు తగ్గాయన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి గురించి సమాజంలో మరింతగా చర్చ జరగాలన్నారు. దీని ద్వారా ప్రజలను మరింత చైతన్యవంతం చేసేందుకు విద్యార్థులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల పిజీ డైరక్టర్ వై. నరసింహారావు, రెడ్‌రిబ్బన్ క్లబ్ కన్వీనర్ ఎం.వి. శ్రీనివాసరావు తదితరులు ప్రసంగించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 అధికారి వి. శేషగిరిరావు, ఎన్‌సిసి అధికారి కెపిటి. విజయభాస్కర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.


సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం


విజయవాడ ఆంధ్రప్రభ
Sat, 02 December 2017
epaper.prabhanews.com//c/24286042